క్లుప్తంగా

ఆలయంలో సామగ్రి విక్రయానికి బహిరంగ వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

వలిగొండ: మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పలు సామగ్రి విక్రయానికి బుధవారం టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రత సామగ్రి అమ్ముకునేందుకు శెట్టి శ్రీనివాస్ రూ.7,07,777లకు, అదేవిధంగా పూలు, పూల దండలు అమ్ముకునేందుకు రూ.1,80,001లకు టెండర్ దక్కించుకున్నాడు. బొమ్మలు, క్యాసెట్లు, మణిహారం, వాహన పూజా సామగ్రి అమ్మకం, కొబ్బరి చిప్పల సేకరణ, హోటల్ నిర్వహణ, కొబ్బరి కాయల అమ్మకం, వాహనాల టోల్‌గేట్ ఫీజు వసూలు, ఫొటో స్టూడియో నిర్వహణ టెండర్స్ వాయిదా వేశారు. కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి మోహన్ బాబు, సహాయ కమిషనర్ కార్యాలయ అధికారి నిఖిల్, టెండర్ దారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



నాగరాజు, ఎస్‌ఐ

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల ఎస్‌ఐగా నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐని మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, అయోధ్య , మెట్టు భాస్కర్ రెడ్డి , అరవింద్ , నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

'గుట్ట' ఎస్సైగా ఉదయ్ కిరణ్



ఉదయ్‌కిరణ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఉదయ్ కిరణ్‌ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రావు పదోన్నతిపై వెళ్లగా, ఎస్సై శేఖర్ బదిలీపై వెళ్లిపోయారు. వీరి స్థానంలో అడ్డగూడుర్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఉదయ్‌కిరణ్‌ను ఇక్కడికి బదిలీ చేశారు.

బ్రేస్‌లెట్ పోయిందని ఫిర్యాదు

భువనగిరిటౌన్: బ్రేస్‌లెట్ పోయిందని ఓ న్యాయవాది బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వలిగొండ మండలం రెడ్లురేపాకకు చెందిన న్యాయవాది రాఖేష్‌కుమార్ మంగళవారం చేతికి బ్రాస్‌లెట్ పెట్టుకుని వచ్చాడు. తిరిగి వెళ్లే క్రమంలో కనిపించలేదు. కోర్టు ఆవరణలో వెతికినా కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది తెలిపారు.

ఎస్‌ఓటీ పోలీసుల తనిఖీలు

రాజాపేట : రాజాపేట మండల కేంద్రంలో బుధవారం ఎస్‌ఓటీ పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి ఓ వ్యక్తి వద్ద నుంచి 12 గ్యాస్ సిలిండర్లు పట్టుకున్నారు. ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపేట మండల కేంద్రానికి చెందిన మజూర్‌అలీ (ఎండి గోర మియ్యా) తన ఇంట్లో అక్రమంగా గ్యాస్‌ను రీఫిల్ చేసి చిన్న, చిన్న సిలిండర్లు అమ్ముతున్నడాని పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్థానిక పోలీసులతో కలిసి యాదాద్రి జిల్లా ఎస్‌ఓటీ టీం ప్రవర్దన్, సీతారాం ఆకస్మిక దాడి చేశారు. గోర మియా వద్దనుండి 8 డొమెస్టిక్, 4 కమర్షియల్ సిలిండర్లు, గ్యాస్‌ను రిఫిల్లింగ్ చేసే రాడ్లు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు.

పెనాల్టీ లేకుండా ఇంటిపన్ను చెల్లింపునకు అవకాశం

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి పెనాల్టీ లేకుండా ఇంటి పన్ను చెల్లింపునకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1 నుంచి ఇంటి పన్నుపై 2శాతం పెనాల్టీ విధించబడుతుందని పేర్కొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో యాదవ సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడి గా పుట్ట వీరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిరబోయిన వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వేల్పుల యధమల్లయ్య యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలకృష్ణ, కార్యదర్శిగా పోతుల వెంకటేష్, జక్కుల వెంకటేష్, సహాయ కార్యదర్శులు గా బింగి జంగయ్య యాదవ్, పరమేష్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కవట స్వామి, కృష్ణ, శ్రీనివాస్, స్వామి, అవిషెట్టి రమేష్, శ్రీనివాస్, నర్సింహ, బాలయ్య , కవిత రాములు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కమిటీ..

భువనగిరిటౌన్: భువనగిరిలో బుధవారం పద్మశాలీ సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తిరందా ధనుంజయ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తడక రమేష్, ఉపాధ్యక్షులుగా బాల్ లింగం, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వీర మోహన్, వర్కింగ్ సెక్రటరీ చిట్టిపూలు శ్రీధర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో చించు నాగభూషణం, నరసింహ, భిక్షపతి, రాములు, ధనుంజయ పాల్గొన్నారు.

గ్రామాలకు దూరంగా రైతు వేదికలు

- ఇష్టానుసారంగా క్లస్టర్ల ఏర్పాటు
- రైతు వేదికలకు దూరంగా ఉన్న గ్రామాల ఎంపిక
- రాయిపల్లి గ్రామాన్ని 14 కి.మీ దూరంలో ఉన్న కూరెళ్ల క్లస్టర్‌లో విలీనం
- అవగాహన సదస్సులకు హాజరు కాలేకపోతున్న రైతులు



కూరెళ్ల రైతు వేదిక

ఆత్మకూరు(ఎం): రైతులంతా ఒకే చోట చేరి వ్యవసాయం, సాగు చేసే పంటల గురించి చర్చించుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతు వేదికను రూ.22 లక్షలతో నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ క్లస్టర్‌కు దగ్గరగా ఉన్న గ్రామాలను కాదని చాలా దూరంలో ఉన్న గ్రామాలను ఎంపిక చేయడంతో రైతువేదికలు నిరుపయోగంగా మారుతున్నాయి.

మండలంలో 5క్లస్టర్లు..

మండలంలోని 23గ్రామాలను 5వ్యవసాయ క్లస్టర్లుగా విభజించారు. ఇందులో పల్లెర్ల, పల్లెపహడ్, ఆత్మకూరు(ఎం), కప్రాయపల్లి, కూరెళ్ల గ్రామాలను క్లస్టర్లుగా చేసి ఒక్కో క్లస్టర్ పరిధిలో ఒక్కో రైతు వేదికను నిర్మించారు. కాగా క్లస్టర్ల ఏర్పాటులో సంబంధిత అధికారులు ఇస్టానుసారంగా వ్యవహరించారు. క్లస్టర్‌కు దగ్గరగా ఉన్న గ్రామాలను కాదని చాలా దూరంలో ఉన్న గ్రామాలను ఎంపిక చేయడంతో ఎంపిక చేయడంతో రైతులు రైతు వేదికల్లో నిర్వహించే సమావేశాలకు రాలేకపోతున్నారు.

'రైతు'కు దూరంగా వేదికలు..

మండల కేంద్రంలో నిర్మించిన రైతు వేదిక మెయిన్ రోడ్డుకు మూడు కిలో మీటర్ల దూరంలో నిర్మించారు. గతంలో వ్యవసాయ శాఖ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు అందుబాటులో ఉండేవారు. ఇప్పుడు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న రైతు వేదికలో అధికారులు ఉండడంతో రైతులు అంతదూరం వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. రాయిపల్లి నుంచి ఆత్మకూరు(ఎం) రైతు వేదిక ఆరు కిలో మీటర్లు మాత్రమే ఉంటుంది. కానీ రాయిపల్లి గ్రామాన్ని 14 కిలో మీటర్ల దూరంలో ఉన్న కూరెళ్ల రైతు వేదిక పరిధిలోకి చేర్చారు. దీంతో రైతు వేదికలో నిర్వహించే సమావేశాలకు రాయిపల్లి గ్రామస్తులు వెళ్లలేకపోతున్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామాన్ని పల్లెర్ల క్లస్టర్ పరిధిలో చేర్చారు. రాఘవాపురం గ్రామం నుంచి పల్లెర్లకు సరైన రోడ్డు వసతి లేదు. రాఘవాపురం గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉండి రోడ్డు సౌకర్యం ఉన్న కూరెళ్ల క్లస్టర్ పరిధిలో చేర్చితే ఇబ్బందులు తప్పుతాయని పలువురు రైతులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఆత్మకూరు(ఎం) రైతు వేదిక మాకు ఆరు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. కానీ 14 కిలో మీటర్ల దూరంలో ఉన్న కూరెళ్ల రైతు వేదిక పరిధిలో మా గ్రామాన్ని చేర్చారు. దీంతో అవగాహన సదస్సులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం.

–ధనుంజయ్య, రైతు, రాయిపల్లి

క్లస్టర్ పరిధిని మార్చాలి



మా గ్రామాన్ని ఆత్మకూరు(ఎం) రైతు వేదిక పరిధిలో చేర్చాలి. కూరెళ్ల క్లస్టర్ రైతు వేదికలో మా గ్రామం ఉండడంతో వ్యవసాయ శాఖ అధికారులను కలిసేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి క్లస్టర్ పరిధిని మార్చాలని కోరుతున్నాం.

–పంజాల సుమతి, సర్పంచ్, రాయిపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



పలువురు రైతులు తమ గ్రామాలు రైతు వేదికలకు దూరంగా ఉన్నాయని మా దృష్టికి తీసుకొచ్చారు. క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

–ఎస్. శిల్ప, ఏఓ, ఆత్మకూరు(ఎం)

నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తోంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ ఆరోపించారు. ఈ నెల 30న భువనగిరిలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో జరిగే ప్రగతి శీల యువజన సంఘం 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలో బుధవారం ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభల అనంతరం జూలై 4, 5 తేదీల్లో రాష్ట్ర మహాసభలను ఇల్లెందు పట్టణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, వెంకటేష్, బడికే ఉదయ్, మహంకాళి నరసింహులు, బాలరాజు, శ్రీను పాల్గొన్నారు.

చేనేతలకు శాశ్వత జియో ట్యాగ్



మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ నాగలత

రామన్నపేట: చేనేతలకు ప్రస్తుతమున్న తాత్కాలిక జియోట్యాగ్ స్థానంలో రాబోయే రోజుల్లో శాశ్వత జియోట్యాగ్ ఇవ్వడం జరుగుతుందని చేనేత జౌళిశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలత, ఆర్‌డీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రామన్నపేట మండలంలోని సిరిపురం చేనేత సహకార సంఘం ఆవరణలో ప్రభుత్వ పథకాలపై చేనేత కళాకారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు వరమని, ప్రభుత్వం ఇప్పటికే రూ.100 కోట్లు ఖర్చు చేసిందన్నారు. చేనేత మిత్ర పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుంట మగ్గాల స్థానంలో స్టాండ్ మగ్గాలను ప్రోత్సహించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. చేనేత మిత్ర పథకంలో ఉన్న లబ్ధిదారులకు కోన్‌యారన్‌పై కూడా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మినీ క్లస్టర్‌ల ఏర్పాటుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్మికుల అభిప్రాయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. కాగా.. చేనేత సంఘాల్లోని సభ్యులకు ఆర్డర్ ఫారాలపై పని కల్పించాలని, చేనేత బీమా వయోపరిమితి పెంచాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ అవసరాలకు, విద్యార్థులు, ఉద్యోగుల యూనిఫామ్‌కు చేనేత వస్త్రాలనే ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు అధికారులను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, ఏడీ బిచ్చప్పు, జిల్లా ఏడీ విద్యాసాగర్, డీఓ ప్రసాద్, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, పద్మశాలీసంఘం అధ్యక్షుడు జెల్ల శ్రీనివాస్, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పున్న వెంకటేశం పాల్గొన్నారు.

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



చౌటుప్పల్ : మాట్లాడుతున్న ఏసీపీ మొగిలయ్య

భువనగిరిటౌన్: ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకుని భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ముస్లిం మైనార్టీలతో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ అర్జునయ్య, ముస్లిం మైనారిటీలు ఈద్గా ఖతీఫ్ ఎండీ ఫారోఖ్, బషీరోద్దీన్, ఎండీ అమీన్ మెమన్, ఎండీ ఇబ్రహీం ఇక్బాల్ చౌదరీ, షరీఫ్ ఖాజా అజీమొద్దీన్, ఇంతియాజ్, షేఖ్ మీరా, ఇబ్రహీం బియబాని, నయీమ్, అమీరొద్దీన్, కాజమ్, అంజాద్, ముజీబ్, జబ్బార్, ఇస్మాయిల్, ఇమ్రాన్, ఇస్తియాక్ పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి : ఏసీపీ

చౌటుప్పల్: హిందువులు, ముస్లింలు సోదరభావంతో మెలగాలని చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య అన్నారు. చౌటుప్పల్‌లోని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ దేవేందర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, ఎండీ బాబాషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ విక్రమ్‌రెడ్డి, ఏఎస్‌ఐ సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్‌కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు హకరించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఎండీ జహంగీర్, హైమద్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం ముస్లీం మత పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ తయ్యబ్ అలీ, జాంగీర్, యూసూఫ్, షరీఫ్, హుస్సేన్, అష్యు, బాబా, ఫయాజ్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి



మోత్కూరు : వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్‌యూఐ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్‌యూఐ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ అన్ని స్కూళ్లలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేలా చర్య తీసుకోవాలన్నా రు. పేరెంట్స్ కమిటీని నియమించి ప్రతి నెల స్కూల్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మంగ ప్రవీణ్, భువనగిరి ఉపేందర్, పాండాల శరత్, ఎండీ మసూద్, వినయ్, కొండోజు సాయి, బన్ని తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం మోత్కూరు ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి గనగాని నగేష్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలన్నారు. పాఠ్య పుస్తకాలపై అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, ఆలకుంట్ల నర్సింహ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, సిరిగిరి మత్స్యగిరి పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి రేగు రమేష్ అష్రాఫ్, సద్దాం, నరేష్, రాజు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్ అన్నారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో సబ్‌ఆర్డినేట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జినుకల జయసూర్య, చెక్క సాయి, జక్క యాదగిరి, కుక్క అరుణ్‌కుమార్, నారి మహేశ్, వెంకటేశ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ల ను నియంత్రించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాస సుభాష్‌రెడ్డి, ఎలగందుల మహేష్, గడ్డం హరీష్, బొంగు హర్ష, కోరె మహేష్, దిగోజు భరత్, చేపూరి సాయి, ఉగ్గె ప్రమోద్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

భువనగిరిటౌన్ : అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ వెంకట కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



రాజాపేట : ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

రాజాపేట : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నెమిల గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మమత రమేష్, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పోచంగల్ల జాంగీర్, జట్ట సిద్దులు, పులి జాంగీర్, నీల శేఖర్, మార్క శివ, దొంకెన సంపత్, జెన్న కర్ణాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని మాటూర్ గ్రామంలో బుధవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ మాట్లాడారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మానెగల్ల ప్రేమనాథ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, బైరపాక స్వామి, సుదగాని ఉదయ్‌గౌడ్, బొడ్డు వీరమల్లేష్, నల్లమాస సాయిలు, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



భువనగిరిటౌన్ : పీవీ నరసింహా రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతిని బుధవారం కాంగ్రెస్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు గాజుల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్, పట్టణ కన్వీనర్ తాడూరి బాలరాజు, నాయకులు బొజ్జ నవీన్ ఎడమ ప్రవీణ్ కుమార్, కనుగంటి ప్రేమ్ కుమార్, తరుణ్. బాలస్వామి, కొండల్, ధనుకోటి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహా రావు జయంతిని బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, గురుకు శివ, మహ్మద్ ఎజాజ్, అంకతి యుగందర్, నోముల లింగస్వామి, కంచి మల్లేష్, సలీం, ఇంతియాజ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్: హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లయి కార్పొరేషన్ మేనేజర్ గోపికి కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న హమాలీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, హమాలీ కార్మికులకు నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు, శ్రీనివాస్, బసవయ్య, శంకర య్య, మారయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

బొమ్మలరామారం : కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని ప్రజా సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట నాయకులు వట్టిపల్లి సుదర్శన్, మైలారం నర్సింహ, సుదర్శన్, రమేష్, యాదగిరి, ఆశయ్య, స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై పోటీలు

తుర్కపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కె. ఝాన్సీ, పి. విజయ్ రూ. 5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పాఠశాల పూర్వ విద్యార్థి షేక్ షాదుల్లా, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అ న్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆ ర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పీఏసీఎస్ చైర్మన్ పా న్నాల వెంకటేశ్వర్లు, అయోధ్య, జనార్దన్ రెడ్డి, సైదులు, పరమేష్, అరవింద్ పాల్గొన్నారు.

మోత్కూరు : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో గురువారం నిర్వహించనున్న ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి, లావణ్య దంపతులు పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు సీత భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ డైరెక్టర్లు దోర్నాల శ్రీనివాస్, బానాల పూర్ణిమాచారి, పట్నం పారిజాత కృష్ణకుమార్, వెంకటనారాయణ, ఆకుల శోభ తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు –4 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

మోత్కూరు : జూలై 1న జరుగనున్న గ్రూప్ 4 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు బంద్ చేయాలన్నారు.

యాదగిరిపల్లిలో ఆధార్ నవీకరణ క్యాంప్

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని యాదగిరిపల్లిలో బుధవారం యాదగిరిగుట్ట పోస్టాఫీస్ ఆధ్వర్యంలో ఆధార్ నవీకరణ క్యాంప్ నిర్వహించారు. ఈ నెల 30న మరోసారి ఆధార్ నవీకరణ క్యాంప్ నిర్వహిస్తామని భువనగిరి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ భూమయ్య తెలిపా రు. కార్యక్రమంలో వీరనారాయణ, నర్సింహులు ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు స్పందన, ధరణిలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సన్మానించారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన గురుకుల పాఠశాలల నిర్వహించిన విజయోత్సవాల కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ శర్మ, కో ఆర్డినేరట్ పావని తదితరులు ఉన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ పశుమిత్రల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసి పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి, భాగ్య , శ్రీలత, శిరీష , వసుధ, లలిత, రామనుజమ్మ, రమాదేవి పాల్గొన్నారు

అర్హులకు పట్టాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్: అర్హులకు పోడు భూముల పట్టాలను ఇవ్వాలని సంస్థాన్‌నారాయపురం మండలం పటేల్‌చెర్వుతండాకు చెందిన రైతులు బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ దీపక్‌తివారీకి వినతిపత్రం అందజేశారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కిరణ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

బొమ్మలరామారం : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎనగండ్ల సుధాకర్‌ను ములుగు జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా నియమించడంతో బుధవారం ములుగు ఎమ్మెల్యే సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. తనను జిల్లా ఇంచార్జ్‌గా నియమించిన యువజన కాంగ్రెస్ శివసేనారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో విజయలక్ష్మి, వసంత, జ్యోతి, విజయలక్ష్మి, నిరూపమ, సరోజ, మాధవి, సావిత్రి, రాణమ్మ, శశికళ పాల్గొన్నారు.

పాల సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక



తుర్కపల్లి : మధాపూర్ పాల సొసైటీ చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న సభ్యులు

మోటకొండూర్: మండలంలోని మేడికుంటపల్లి, కాటేపల్లి గ్రామాల మదర్‌డెయిరీ పాల సంఘాల ఎన్నికలు బుధవారం నిర్వహించారు. మేడికుంటపల్లి చైర్మన్‌గా కొత్తపేట చంద్రయ్య, డైరెక్టర్‌లుగా పన్నాల ప్రభాకర్‌రెడ్డి, కొత్తపేట పెద్దచంద్రయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కాటేపల్లి చైర్మన్‌గా మంత్రి రాజమల్లు, డైరెక్టర్లుగా బండ అర్చన, కానుగంటి గణేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి రాజు, పన్నాల నవీన్‌రెడ్డి, దశరథరెడ్డి, సుదగాని రమేష్, కొమురయ్య, మదార్, అంజిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా గాండ్ల నర్సింగరావు బుధవారం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా తాల్లపల్లి అనిత, చిగుళ్ల సిద్దులు, సందిల భాస్కర్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గాండ్ల నర్సింగరావు ఎన్నిక పట్ల పలువురు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గుండాల : మండలంలోని సుద్దాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో బుధవారం మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికలు నిర్వహించారు. సుద్దాల సొసైటీ చైర్మన్‌గా బండ మల్లేష్, బ్రాహ్మణపల్లి చైర్మన్‌గా పబ్బ రమేష్ ఎన్నికయ్యారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ బండారు సంధ్యాశ్రీనివాస్, మొగులాల్, నగేష్, భిక్షం, కుమార్, మహోదయ్, వేణు, రమేష్, అయిలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెల్వర్తి పాలసంఘం చైర్మన్‌గా కిష్టయ్య

వలిగొండ : మండలంలోని వెల్వర్తి లో బుధవారం నిర్వహించిన పాల ఉత్పత్తి దారుల సహకార సంఘంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మందుల కిష్టయ్యను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు బూడిద పాపయ్య మారబోయిన పరశురాం, నారీ ముత్యాలు, కల్వల లింగస్వామి, కల్యూరి బాలకృష్ణ, ఉక్కుర్తి బాలయ్య, యాదగిరి, చెవ్వ రేణుక, గాడిపెల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

అలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని సాయిగుడెంలో మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికలను బుధవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా కొమ్మిడి లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. కొలనుపాక, రాఘవారపురం సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా గడ్డం నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదర్ డైరక్టర్లుగా కుండె కిష్టయ్య, ఆలేటి మాధవిని ఎన్నిక కాగా సురభి పాల సంఘాల డెరక్టర్లుగా కాయితి వెంకట నర్సింహారెడ్డి, బి.సంతోష్ ఎన్నికయ్యారు. కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మల్లేషం, గోపాలరెడ్డి, రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ మాధవరాయుని పాల సొసైటీ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్‌గా ఒరుగంటి భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పోతరాజు కరుణాకర్, మోగిళ్ల నరేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్వాపురం పాలసంఘం చైర్మన్ ఎన్నిక నోటీసులు అందజేత

భువనగిరిటౌన్: భువనగిరి మండల బస్వాపురం గ్రామంలోని పాల ఉత్పతిదారుల సహకారం సంఘం చైర్మన్ ఎన్నిక ఈ నెల 30న నిర్వహించాలని జిల్లా సహకార సంఘం అసిస్టెట్ రిజిస్ట్రార్ వెంకట్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామంలోని పాల సంఘం కార్యాలయం వద్ద రైతులు, డైరెక్టర్లకు నోటీసులు అందజేశారు.